
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 274, పేజీలు : 10+4 వెల : 6.50

మళ్లీ క్షిపణులను ప్రయోగించిన ఉ.కొరియా 5లో

ఆరు రాష్ట్రాల్లో పోలింగ్ ప్రశాంతం



## సిఎస్ సమీర్‌శర్మకు తీవ్ర అస్వస్థత

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.గత నెలల్లో ఆయన హైదారాబాద్‌లోని ఓ కార్పోరేట్ ఆస్పత్రిలో గుండె శస్త్రచికిత్సను చేయించుకున్నారు. దాంతో కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఆయన స్దానంలో విజయానంద్‌కు సిఎస్ ఇన్‌చార్జీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన తరువాత వైద్యుల అనుమతినిచ్చిన మీదటనే ఆయన తిరిగి వారం రోజుల కితం విధుల్లో తిరిగి చేరారు.అప్పటి నుంచి చురుగ్గానే ప్రభుత్వ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. గురువారం ఆయన విద్యా శాఖపై సీఎం జగన్ నిర్వహించిన సమీక్షలోను, బ్యాంకరుల సమావేశంలోని పాల్గొన్నారు.మరో సమీక్షా సమావేశంలో ఉండగా ఒక్క సారిగా ఆయన పక్కకు ఒరిగిపోయారు.దాంతో ఆయనను మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఐసీయులో ఉన్న ఆయన పరిస్దితి నిలకడగానే ఉందని వైద్యవర్గాల సమాచారం.

### జనవరి లేదా ఫిబ్రవరి లోగా

# అన్ని స్కూళ్లలో ఇంటర్నెట్

## విద్యా వ్యవస్థలో సంస్కరణలు కొనసాగిస్తాం

### పాఠశాలల నిర్వహణలో రాష్ట్రానికి మంచి స్థానం: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** పేద విద్యార్దులకు నాణ్యమైన చదువును అందించేందు కోసమే విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు. గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్, డిజిలైటేజషన్‌ను తీసుకుని వస్తున్నామన్నారు.అతి చిన్న వయస్సు నుంచి ప్రపంచంలో ఏ మూల ఏమీ జరుగుతుందో తెలుసుకునే అవకాశాలను తమ ప్రభుత్వం కల్పించిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో 2018-19 విద్యాసంవత్సరంలో 37లక్షల మంది విద్యార్దులుంటే, ఇప్పుడు 42 లక్షలమంది ఉన్నారు. కోవిడ్ సంక్షోభపరిస్దితుల్లోను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్దుల సంఖ్య మారిందన్నారు. విద్యాసంస్దల్లో సంస్కరణలు కచ్చితంగా అమలు చేస్తున్న అధికారులు,ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.కేంద్ర విద్యాశాఖ పరిధిలో పాఠశాలల విద్యా,అక్షరాశ్యతపై రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం 2020-21గాను పనితీరుపై గ్రేడింగ్ సూచీ(పిజిఐ)ని విడుదల చేసింది.రాష్ట్రా వారిగా పాఠశాలవ విద్యా వ్యవస్థను విశ్లేషించేందుకు ఇది సాక్ష్యాధారిత ప్రత్యేక సూచికగా నిలుస్తోంది.ఈ గ్రేడింగ్‌లో ఆయా అంశాలకు సంబంధించి 70 ఇండికేటర్‌లు ప్రాతిపాధించిన 1000 పాయింటుల్లో ఎపి 950 పాయింట్లు సాధించింది.ఇందులో ఏ రాష్ట్రానికి లెవెల్-1 దక్కలేదు, ఎపికి లెవెల్-2 లభించింది. తద్వారా జాతీయ స్దాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది.

ఈ సందర్భంగా అధికారులను, ఉపాధ్యాయులను సిఎం జగన్ అభినందించారు. గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ పాఠశాల విద్యపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలనలో ఉన్న ప్రభుత్వాలు పాఠశాలల్లో టీచర్లు లేని పరిస్దితులను కల్పించాయన్నారు.తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా ప్రాథమిక స్దాయి నుంచి పాఠ్యాంశాల వారిగా ఉపాధ్యాయులను అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.పాఠ్య ప్రణాళికల్లో మార్పులు చేసామన్నారు.పాఠశాల స్థాయిలో సెమిస్టర్‌లు వారిగా పుస్తకాలను విద్యార్దులకు అందిస్తున్నామన్నారు. పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను అమలు చేస్తున్నామన్నారు.ఈ క్రమంలో విద్యార్దికి సులభగ్రాహ్యంగా ఉండేందుకు పాఠ్యపుస్తకాలో ఆయా పాఠాలను తెలుగు,ఇంగ్లీషుల్లో పేజీలో ముద్రించి అందిస్తున్నామన్నారు. దీని వలన పాఠ్యపుస్తకం సైజు పెద్దది అవుతుందన్నారు. అందువలన సెమిష్టర్ల వారిగా పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామన్నారు. ఈ విద్యాసంవత్సరం డిసెంబరులో రెండవ సెమిష్టర్ ప్రారంభమవుతుందన్నారు.ఐనప్పటికి విద్యార్దులకు ముందే పాఠ్యపుస్తకాలు రాలేదని విపక్షాలు,కొన్ని ప్రసార,ప్రచురణ మాధ్యమాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వాళ్ల ఉద్దేశం పేద విద్యార్దులకు ఇంగ్లీషు మీడియం చదువులు అందుబాటులో ఉండకూడదు,మంచి విద్యావిధానంలో అమలు కాకూడదనేనని ≫2



# అయ్యన్నపాత్రుడు, కుమారుని అరెస్టు

### ఇంటి ప్రహరీగోడ వివాదం, ఫోర్జరీ పత్రాల ఆరోపణ

### తలుపులు పగులగొట్టి ఇంటిలోకి వచ్చిన పోలీసులు

### కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి

**విశాఖపట్నం, నవంబరు 3, ప్రభాతవార్త:** టిడిపి మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు, ఆయన తనయుడు రాజేష్‌ను ఎపి సిఐడి పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం వేకువ జామున మూడు గంటల ప్రాంతంలో దొంగల్లా గోడ దూకి వచ్చి తలుపులు పగలగొట్టి ఇంటి లోపలికి ప్రవేశించారు. అయ్యన్న ఇంటి ప్రహారీ ఇరిగేషన్ శాఖ స్థలంలో నిర్మించిన సంఘటనతో పాటు ఫోర్జరీ పత్రాలు సమర్పించి గోడ కట్టారనే ఆరోపణలపై వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. గతంలో అయ్యన్న పాత్రుడి నివాసం దగ్గర ప్రహారీ గోడ విషయంలో వివాదం రేగింది. అయ్యన్న పంట కాలువ (ఇరిగేషన్ శాఖకు చెందిన) స్థలాన్ని ఆక్రమించి గోడ కట్టారని కూల్చివేతకు అధికారులు సిద్ధమయ్యారు. కానీ అయ్యన్న కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులుఏర్పడ్డాయి. అనంతరం హైకోర్టులో పిటిషన్ వేయగా అయ్యన్న కుటుంబా ≫2



## ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా కొమ్మినేని

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రెస్ అకాడమీ అధ్యక్షుని హోదా కొమ్మినేని రెండేళ్లపాటు కేబినేట్ హోదాలో పనిచేస్తారు.ఆయనకు ప్రభుత్వం వేతనంతో కారును అందిస్తోంది. వీటితో పాటుగా కార్యాలయాన్ని, కార్యనిర్వాహక సిబ్బందిని కేటాయి ≫2



ఎస్ఆర్ఎం వర్సిటీ కార్యక్రమంలో గవర్నర్ హరిచందన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## ఎన్ఇపితో సరికొత్త భారతం

### పరిశోధనలతోనే పురోగతి: ఎస్ఆర్ఎం సైన్స్ ఎగ్జిబిషన్ సభలో గవర్నర్ హరిచందన్

**మంగళగిరి, నవంబరు 3, ప్రభాతవార్త :** నూతన పరిశోధనలతోనే దేశం పురోగతి సాధిస్తుందని,శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఇవి ఎంతగానో దోహదపడతాయని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు.విశ్వవ్యాప్తంగా అభివృద్ధి పథంలో పయనించే ఏ దేశమైనా శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందడుగు వేసినవేనని ఆయన అన్నారు. సంపద సృష్టి,మానవ వనరుల అభివృద్ధి,దేశ,ఆర్థిక వ్యవస్థ వంటివన్నీ పరిశోధనలతో ముడిపడి ఉంటాయన్నారు. ఇస్రో కేంద్ర అణు ఇంధన శాఖల సహకారంతో ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటుచేసిన శాస్త్ర సాంకతిక ప్రదర్శనను గురువారం ఉదయం గవర్నర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో గవర్నర్ ప్రసంగించారు.దేశంలోని అన్ని విద్యాసంస్థల్లో పనిచేసే విద్యావేత్తలు,శాస్త్రవేత్తలు సమాజానికి ఉపకరించే నూతన పరిశోధనల దిశగా కృషిచేయాలని సూచించారు.ప్రఖ్యాత శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ చెప్పినట్లు సైన్స్‌కి దేశాలతో సంబంధం లేదని,ఎందుకంటే జ్ఞానం మానవాళికి చెందినదే కాకుండా ప్రపంచాన్ని ప్రకాశింపచేసే జ్యోతి అన్నారు.కృషి,పట్టుదలతో నూతన ఆవిష్కరణకు కృషిచేసే శాస్త్రవేత్తలకు భారత్ నిలయమన్నారు.కేంద్రం అమలు చేస్తున్న నేషనల్ ఎడ్యుకేషనల్ ≫7

# రూ. 40 కోట్లు స్వాహా!

## నెల్లూరుజిల్లా పౌరసరఫరాల సంస్థల నిధులు దుర్వినియోగం

### 32 మంది ఉద్యోగుల పాత్ర

### బ్యాంకర్ల పాత్రపై కూడా అనుమానాలు

### గతంలో ఆడిట్ చేసిన వారిపై చర్యలు

### విచారణాధికారి జెసి రోణంకి కూర్మనాథ్



**నెల్లూరు కలెక్టరేట్, నవంబరు 3 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా పౌరసరఫరా సంస్దలో గడచిన ఐదేళ్ళకు సంబంధించి రూ. 40 కోట్ల రూపాయల మేర నిధుల దుర్వినియోగం జరిగిందని..ఇందులో మొత్తం 32 మంది పాత్ర వున్నట్లు గుర్తించామని జాయింట్ కలెక్టర్-విచారణాధికారి అయిన రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్ సెక్షన్ వేదికగా భారీగా నిధులు మళ్లింపు జరిగిన విషయం గత నెలలో జరిగిన ఆడిట్‌లో బయటపడ్డ విషయం విదితమే. దీనిపై మరింత లోతుగా విచారణ జరపాలని నిర్ణయించిన రాష్ట్ర పౌరసరఫరాలశాఖ-పౌరసరఫరాలసంస్థ అధికారులు జాయింట్ కలెక్టర్‌ను విచారణాధికారిగా నియమించడం జరిగింది. ఇందుకు సంబందించి దాదాపుగా నెలరోజులపాటు విచారణ జరిపిన జెసి విచారణా నివేదికను రాష్ట్ర పౌరసరఫరాలసంస్ద అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.

గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసిన జెసి తన విచారణలో వెల్లడైన విషయాలను వివరించారు. జిల్లా పౌరసరఫరాసంస్థ కార్యాలయంలో జరిగిన కుంభకోణంలో రూ. 40 కోట్ల రూపాయల మేర నిధులు పక్కదారి పట్టాయన్న ఇందులో మొత్తం 32 మంది ఉద్యోగుల (రెగ్యులర్-ఔట్‌సోర్సింగ్) ప్రమేయం వుందన్నారు. గతనెలలో కార్యాలయంలో నిర్వహించిన అంతర్గత ఆడిట్‌లో మోసపూరిత చలానాల ద్వారా నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆడిట్ సిబ్బంది గుర్తించారని..మరింతలోతుగా విచారణ జరిపేందుకై రికార్డులు అందజేయమని కోరగా జాప్యం చేశారని..అదే సమయంలో జిల్లాకు వచ్చిన రాష్ట్ర పౌరసరఫరాలసంస్ద అధికారులు పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం అయినట్లు గుర్తించి విచారణకు ఆదేశించారన్నారు. ప్రాథమికంగా విచారణ పూర్తిచేసి ఇప్పటికే 11 మంది ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామన్న రోణంకి కూర్మనాథ్ తర్వాత పూర్తిస్థాయిలో విచారణ జరిపి గత ఐదేళ్ళుగా జరిగిన లావాదేవీ లను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ఇందులో భాగంగా రూ. 40 కోట్ల రూపాయల మేర నిధులు పక్కదారి పట్టినట్టు గుర్తించామన్న ఆయన నిబంధనలకు విరుద్ధంగావున్న రూ.14.91 కోట్ల రూపా ≫2



## చలనచిత్ర, టివి, నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పోసాని

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టీవీ,నాటకరంగ అభివృద్ధి సంస్థ (ఫిల్మ్, టీవీ అండ్,థియటర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్) చైర్మన్‌గా ప్రముఖ రచయిత, దర్శకుడు, నటుడు పోసాని కృష్ణ మురళీ నియమితులయ్యారు. ఆయనను ఈ పదవిలో నియమిస్తూ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆదేశాలను ఉటంకిస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ ≫2

# రూ. 35 వేల కోట్లతో ఇళ్లు

### 23 డిసెంబర్‌కు నిర్మాణాలు పూర్తి

### కర్నూలులో మీడియాతో అజయ్ జైన్



**కర్నూలు, నవంబర్ 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.35 వేలకోట్లతో 21.30 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ వెల్లడించారు . గురువారం కర్నూలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ పురోగతిపై నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 21 లక్ష 30 వేల ఇళ్ల నిర్మాణాలు చేపడుతుండగా, ఇందులో హౌసింగ్ శాఖ ద్వారా 18 లక్షల 63 వేల వ్యక్తిగత ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన స్థలంలోనే నిర్మించడం జరుగుతోందన్నారు. మిగిలిన 2.6లక్షల ఇళ్లు టిడ్కోకు సంబంధించినవి అని తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 17 లక్షల 30 వేల ఇళ్లు గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన ఇళ్లను కూడా గ్రౌండింగ్ చేస్తున్నామని, నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికి 3లక్షల ఇళ్లు పూర్తి కాగా, వాటిల్లో 1.4 లక్షలు టిడ్కో ఇళ్లు 1.6 లక్షలు వ్యక్తిగత ఇళ్లు పూర్తి అయ్యాయన్నారు. రూఫ్ కాస్ట్ వరకు ఇప్పటి వరకు 1లక్ష 10 వేల ఇళ్లు వచ్చాయని, రూఫ్ లెవెల్‌లో 75 వేల ఇళ్లు ఉన్నాయి, బేస్మెంట్ లెవెల్ లో 2లక్షల 80 వేల ఇళ్లు ఉన్నాయన్నారు. వైఎస్ఆర్ జగనన్న కాలనీలు 17,005 లేఔట్స్‌లో ఈ ఇళ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఇళ్ళ నిర్మాణం కోసం ఈ 7 నెలల్లో రూ. 5 వేల కోట్లు అంటే సుమారు ప్రతి రోజు రూ.23 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క ఇంటి నిర్మాణానికి 2.15 లక్షలు ఇస్తున్నామన్నారు, వీటిలో 1.80లక్షలు పూర్తిగా సబ్సిడీ, మిగిలిన 35 వేల రూపాయలు బ్యాంకుల ద్వారా 25 పైసలు వడ్డీకి లబ్ధిదారునికి మంజూరు చేయడం జరుగుతోందన్నారు.

కర్నూలు డివిజన్‌లో కోడుమూరు, సి.బెలగల్, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో మంచి పురోగతి చూపారని ప్రభుత్వ ప్రత్యేక ≫7

## ప్రకృతి వ్యవసాయంలో గిట్టుబాటు అదనం

### తొలి విడతలో 5 రకాల ఉత్పత్తులు: మంత్రి కాకాణి

**సచివాలయం. నవంబరు 3, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన నాణ్యమైన, ఆరోగ్య కరమైన సహసిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను వినియోగదారులకు తక్కువ ధరలకే అందుబాటులోకి తెచ్చిందుకు మార్కప్ బ్రాండ్‌తో ఏ.పి. మార్క్ఫెడ్ రూపొందించిన ఐదు రకాల ఉత్పత్తులను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఆహారశుద్ధి శాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి గురువారం అమరావతి సచివాలయం రెండో బ్లాకులో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై పనిచేసే రైతు సాధికారత సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను అతి తక్కువ ధరలకే వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మార్కప్ బ్రాండ్‌తో ప్రకృతి సిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను బహిరంగ మార్కెట్‌లోకి ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. తొలుత బెల్లం, వేరుశనగ పప్పు, జొన్నపిండి, రాగి పిండి, శెనగపప్పు తదితర ఐదు ప్రకృతి సిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను ఈ బ్రాండ్ పేరుతో నేడు బహిరంగ మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. దశల వారిగా మిగిలిన అన్ని ప్రకృతి సిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను మార్కప్ బ్రాండ్‌తో వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. రైతులు పండించే పప్పుదినుసులు, చిరుధాన్యాల రేట్లు బహిరంగ మార్కెట్‌లో ఏ మాత్రం పడిపోయినా, కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వాటిని కొనుగోలు చేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారనా న్నరు. దీంతో సీఎం ఆదేశాల మేరకు ఏపి మార్క్ఫెడ్ సేకరించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మార్కప్ బ్రాండ్‌తో బహిరంగ మార్కెట్‌లోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రకృతి సిద్దంగా పండించే వ్యవసాయ ఉత్పత్తులకు అదనంగా 10 శాతం గిట్టుబాటు దర లభించే పరిస్దితి ఏర్పడిందన్నారు. మార్క్ఫెడ్ ద్వారా సేకరించిన వ్యవసాయ ఉత్పత్తులను ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్దానం వారు ప్రయోగాత్మకంగా ప్రసాదాల కోసం వినియోగించడం జరుగుతుందన్నారు. రసాయనరహితమైన, ఆరోగ్య కరమైన, పరిశుభ్రమైన భోజనాలు అందించాలనే లక్ష్యంతో ఒక వింగ్ ఏర్పడిందన్నారు. రైతు సాధికార సంస్థ ద్వారా రైతులు, వారి ఉత్పత్తుల వివరాలను సేకరించి రాష్ట్రంలోని మిగిలిన దేవాలయాలకు కూడా ప్రకృతి సిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పిల్లలు, గర్భవతులు, బాలింతలకు కూడా నాణ్యమైన ఈ ఆహార ఉత్పత్తులను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుందన్నారు.



## డిసెంబర్ 1, 5న గుజరాత్ ఎన్నికలు

### షెడ్యూల్ విడుదల చేసిన ఇసి

### ఈ సారి త్రిముఖ పోరు?

**గాంధీనగర్, నవంబరు 3:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సం ఘం గురువారం ప్రకటించింది. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రకటించారు. వచ్చే యేడాది ఫిబ్రవరి 18తో గుజరాత్ అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ≫2



ప్రముఖ పాత్రికేయుడు వరదాచారి ఇక లేరు 7లో



సీనియర్ జర్నలిస్ట్ కెఎల్ రెడ్డి కన్నుమూత 7లో

తూర్పుగోదావరి
కాకినాడ. కోనసీమ.
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం



కడియం( ప్రభాతవార్త) మండల కేంద్రం కడియం ఆర్టీసీ బస్టాండ్ సమీపాన నిర్మించిన ఆలయంలో శ్రీ గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రస్వామి 28వ వార్షిక కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం పంచామృత అభిషేకం, అంకురార్పణ, హోమం, పూజాదికం తదితర పూజారి కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు మహిళలు భక్తులు వందలాదిగా తరలివచ్చారు. ఆలయ కమిటీ, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామిపడిపూజ




కోరుకొండ నవంబర్ 3 (ప్రభాతవార్త) కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో శ్రీ మాతృశ్రీ మోదకొండమ్మ ఆలయ కమిటీ పెద్దలు, యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి వారి పడిపూజ నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా స్వామి అయ్యప్ప పడిపూజకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి సుమారు 300కు పైగా స్వాములు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమాన్ని రాంబాబు గురుస్వామి, చిన్ని గురుస్వామి ,రామన్న గురుస్వామి, అర్జున గురుస్వామి, శెట్టి గురుస్వామి, అప్పన్న గురుస్వామి, తదితర గురు స్వాముల సారాధ్యంలో పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకుని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సిఎం గుమ్మాళ్లదొడ్డి పర్యటన ఏర్పాట్లు సర్వం సిద్ధం.. కలెక్టర్




రాజమహేంద్రవరం నవంబర్ 3, ప్రభాతవార్త బ్యూరో : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అస్సాగో ఇండస్ట్రీస్ ప్రవేట్ లిమిటెడ్ ఇథనాల్ జీరో బేస్డ్ ఉత్పత్తి పరిశ్రమ శంఖు స్థాపన ఏర్పాట్ల పూర్తి చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత అన్నారు. గురువారం సాయంత్రం శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబు, తదితరులు తో కలిసి ఏర్పాట్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా కె. మాధవీలత గుమ్మళ్ల దొడ్డి లో అస్సాగో గ్రూప్ పరిశ్రమ కు శంఖుస్థాపన ఏర్పాట్ల ను , వి ఐ పి గ్యాలరీ, భూమి పూజ ఏర్పాట్ల ను కలెక్టర్ తనిఖీ చేశారు. తదుపరి సంస్థ కార్యకలాపాలకు చెందిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీడియో ప్రదర్శన "ఏవి "ని పరిశీలించారు. తదుపరి అస్సాగో కంపెనీ యాజమాన్యం తో సభా ఏర్పాట్ల పై చర్చించారు. ఆశిష్ గుర్నాని , సీపీ గుర్నానీ, అనూప్ తాటై, సునీల్ బట్టా లు ఉన్నారు. ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, ఎస్. మల్లిబాబు, డిపివో పి. జగదంబ, డీల్ డివో వీణా దేవి, డిఎస్పీ కే. వేంకటేశ్వర రావు, ఎస్సీ ఎలక్ట్రికల్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వన్ టౌన్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పలు సూచనలు చేసిన ఎస్పీ రవీంద్రనాథ్ బాబు



కాకినాడ క్రైం, నవంబరు 3, ప్రభాతవార్త : కాకినాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను కాకినాడ జిల్లా ఎస్.పి. శ్రీ ఎం.రవీంద్రనాథ్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేసారు. గురువారం ఆకస్మిక తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్ ను సందర్శించి, తనిఖీలు నిర్వహించి, వివిధ రికార్డులను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణ, పరిసరాలను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. స్టేషన్ రిసెప్షన్ కౌంటర్ ను పరిశీలించి మహిళ పోలీసులను రిసిప్షనిస్ట్ గా ఉంచి, స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులు, భాదితులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకొని, వాటిని చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆయన సూచించారు. స్టేషన్ కు వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి, వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలన్నారు మహిళలు, బలహీన వర్గాలపై జరిగే నేరాలపై కేసులు నమోదు చేసి, ముద్దాయిలను అరెస్ట్ చేసి, నిర్దిష్ట సమయం లో కోర్టు లో ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు. నాటు సారాయి, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం పై నిఘా పెట్టి, నిర్దిష్ట కార్యాచరణ ద్వారా వాటిని అరికట్టాలని, జూదాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని సూచించారు. స్టేషన్ రికార్డులు, రిపోర్టు కాబడిన మహిళలకు సంబంధించిన కేసులు, గ్రేవ్ మరియు నాన్ గ్రేవ్ కేసుల ఫైల్స్ ను పరిశీలించి, వాటి దర్యాప్తు గురించి తెలిపారు. పోలీస్ సిబ్బంది, అధికారులు అందరూ క్రమశిక్షణతో మెలిగి అవినీతికి తావు లేకుండా కష్టపడి పనిచేయాలని, పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న సిబ్బంది ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తానని తెలియజేసారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామ సచివాలయాలు మరియు ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాల వద్ద అవినీతి నిరోధక శాఖకు చెందిన టోల్ ఫ్రీ నంబర్ 14400 (ఎ.సి.బి.), స్పెషల్ ఎన్ఫోర్సుమెంటు బ్యూరో టోల్ ఫ్రీ నంబర్ 14500 (ఎస్.ఈ.బి.), కు సంబంధించిన గోడ పత్రికలను ప్రదర్శించాలని, సైబర్ క్రైమ్, ఆన్లైన్ ఫ్రాడ్లు గురించి, 1930 గురించి, దిశ యాప్, డయల్ 112,100 నంబర్లు వాటి ఉపయోగం గురించి విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాత్రి సమయంలో గస్తీ పెంచి, దొంగతనాలు జరగకుండా నిరోధించాలని, ప్రజలకు రక్షణ కల్పించాలని తెలిపినారు. ఈనెల 12వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసులు రాజీ అయ్యేటట్లుగా చూడాలని, కేసులలోని ఇరువర్గాలతో మాట్లాడి, వారి మధ్య సయోధ్య కుదిర్చి కేసులు రాజీ పెట్టడం వలన భవిష్యత్తులో వివిధ వర్గాల మధ్య ఘర్షణ లేకుండా శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని తెలిపినారు. వార్డు మహిళ పోలీసుల డోర్ టు డోర్ సర్వే పురోగతి గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈ తనిఖీ సమయములో కాకినాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారి వి భీమారావు, ఇన్స్పెక్టర్ వి. కృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ లోకంలో ఆత్మతత్వం భోదించే ఏకైక దేశం భారతదేశం..

### కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి.. ముక్కామలలలో ఒకే వేదికపై ఆశీనులైన ముగ్గురు పీఠాధిపతులు.. ఆనంద పరవశులైన భక్తులు..



అంబాజీపేట, నవంబర్ 03, ప్రభాతవార్త : ఈ లోకంలో ఆత్మతత్వం భోదించే ఏకైక దేశం భారతదేశమని, దేశాన్ని సక్రమైన మార్గంలో నడిపించిన మహర్షుల త్యాగ జీవితం, తపస్సుల జీవితాల ఫలితంగా భగవంతుడిని సాత్కార్యం చేసుకుని ఆత్మతత్వాని భోదించారని కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి అన్నారు. అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ద్వితీయ బ్రహ్మసత్రం ఏడవరోజు కార్యక్రమం గురువారం ఉదయం ప్రత్యేకపూజలతో ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా విజయేంద్ర సరస్వతి మాట్లాడుతూ 1937లో ప్రధమ బ్రహ్మసత్రం జరిగిన కోనసీమ ప్రదేశం ద్వివ్యక్షేత్రమని, నడిచే దేవుడిగా ప్రసిద్ధిచెందిన శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారు తెలిపారన్నారు. ఆయన మార్గంలో పయనిస్తూ ద్వితీయ బ్రహ్మసత్రం నిర్వహించాలనుకున్నామని తెలిపారు. ద్వితీయ బ్రహ్మసత్రంను తొలుత కాకినాడ ప్రాంతంలో నిర్వహిద్దామనుకున్నామని, ముక్కామల గ్రామ వాసుల కోరికమేరకు ఇక్కడే నిర్వహిస్తున్నామన్నారు. పరమాత్మ స్వరూపంగా ఆది శంకారాచార్యులు ఈ భూమండలంపై అధ్వయిత మతాన్ని స్థాపించి సనాతన వేదాలను, సంప్రదాయాలను పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషించారని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతిస్వామి అన్నారు. ప్రస్తుతం హిందూ సమాజంలో నేడు కూడా హైందవధర్మం, సనాతన ప్రదాయాలునేటికీ కొనసాగుతున్నాయంటే శంకరాచార్యులవారి అనుగ్రహమన్నారు. తనకు చిన్నతనం నుండి కంచికామకోటి పీఠం అంటే ఎనలేని మక్కువని, చంశేఖరేంద్ర సరస్వతి స్వామివారు సాక్షాత్తూ ఆదిశంకరాచార్యులేనన్నారు. కంచికామకోటి పీఠాధిపతులు గతంలో రెండు పర్యాయాలు విశాఖ శ్రీ శారదా పీఠమునకు వేంచేసారన్నారు కోనసీమ అందాలు, వైదిక తత్వం, గోదావరి నదిలా ప్రవహించే కోనసీమ కంఠస్వరం దేశంలో ఎక్కడా చూడలేమన్నారు. పుస్తకాపేక్ష,గ్రంధఆపేక్ష లేకుండా వేదాల వల్ల వేసే సీమ కోనసీమన్నారు. ఇటువంటి దివ్య క్షేత్రం కోనసీమలో ద్వితీయ బ్రహ్మ సత్రం జరగటం ఈ ప్రాంత వాసుల అదృష్టమన్నారు. సంస్కృత భాషకు చిరునామాగా ముక్కామల గ్రామం వెలుగొందుతుందని ఈ గ్రామంలో కంచి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేద పాఠశాల అభివృద్ధిలోకి వస్తుందన్నారు.

**విశాఖలో ఆదిశంకరాచార్యుల భారీ విగ్రహం ఏర్పాటుకు సన్నహాలు..**

విశాఖ నగరంలో ఆదిశంకరాచార్యుల భారీ విగ్రహ%శీ%ను త్వరలో ఏర్పాటు చేస్తామని, యావత్తు ప్రపంచాన్ని ఆకర్షించేలా ప్రతిమ ఉంటుందన్నారు. వేద, వేదాంతపరమైన ధర్మసందేహాల నివృత్తి కొరకు ప్రత్యేక కోర్సు పెట్టి ఆలోచన ఉందన్నారు దీనిపై కంచి కామకోటి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతి ఆమోదం తెలిపారు. అనంతరం విజయేంద్ర సరస్వతిని స్వరూపానందేంద్ర సరస్వతి పుష్పగిరి పీఠాధిపతులు విద్యాసంకర భారతి స్వామిలు ఘనంగా సత్కరించారు. బ్రహ్మ సత్రం నిర్వాహకులు దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు, వారి కుటుంబ సభ్యులు, భక్తులు విజయేంద్ర సరస్వతి స్వామి వారికి పుష్పాభిషేకం చేశారు. అంతకుముందు బ్రహ్మ సత్రం కార్యక్రమంలో పాల్గొన్న మహా, మహోపాధ్యాయ శాస్త్ర పండితులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఒకే వేదికపై ముగ్గురు పీఠాధిపతులను దర్శించుకున్న భక్తులు ఆనంద పరవశులయ్యారు. పీఠాధిపతులను అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనురాధ, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబులు దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. బ్రహ్మ సత్ర నిర్వాహకులు దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు, కమిటీ సభ్యులు దువ్వూరి సురేష్, నముదూరు బాసి, భమిడిపాటి శేఖర్, ఆకెళ్ళ రాజబాబు నముడూరు కిరణ్ ,నూరికుచ్చి బాబు, వక్కలంక దినేష్ కొంపెల్ల కామేశ్వరరావు, వక్కలంక ధీరజ్, దువ్వూరి చంటిలు కార్యక్రమాలను సమీక్షించారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద,ఫలహార వితరణలో అంబాజీపేట మండల సత్యసాయి సేవా సమితి సభ్యులు, స్థానికులు సేవలందించారు.

## రేవుల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రభుత్వ కృషి.. కాకినాడ లంగరు రేవులో రూ.73.42 కోట్లుతో అభివృద్ధికి శ్రీకారం..



కాకినాడ, నవంబర్ 03,(ప్రభాతవార్త బ్యూరో): రాష్ట్రంలోని అన్ని ప్రధాన వాణిజ్య రేవుల్లోను మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకట రెడ్డి అన్నారు. కాకినాడ లంగరు రేవులో మౌలిక సదుపాయాలను సాగరమాల పథకం ద్వారా 73.42 కోట్లుతో అభివృద్ధి చేయట నిమిత్తం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ సిటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకట రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్, ఇండస్ట్రియల్ మినిస్టర్ గుడివాడ అమర్ నాథ్, కాకినాడ జిల్లా ఇంచార్జ్ మంత్రి సిదిరి అప్పలరాజు, రహదారులు భవనాల శాఖ మంత్రి దాడిశేటి రాజా, ఐ అండ్ పీఆర్ శాఖా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ రావు, ప్రతిపక్షనాయకులు యనమల రామకృష్ణుడు, చిక్కాల రామచంద్రరావు, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్ తదితర నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ,ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



# పవన్ కు కేంద్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలి

## -జనసేన పిఏసి సభ్యులు పంతం డిమాండ్

కాకినాడ రూరల్,నవంబర్ 3,(ప్రభాతవార్త) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు కేంద్ర ప్రభుత్వం తక్షణం రక్షణ కల్పించాలని జనసేన పిఏసి సభ్యులు పంతం నానాజీ డిమాండ్ చేశారు. గుడారిగుంట తమ స్వగృహం వద్ద గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నానాజీ మాట్లాడుతు రాష్ట్రాన్ని సన్నాసులు పరిపాలన చేస్తున్నారనీ పవన్ కళ్యాణ్ పై కుట్రలు చేస్తున్నారని పవన్ కు ఏమైనా జరిగితే రాష్ట్రం ప్రభుత్వ పెద్దల తోలు తీస్తామనీ జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు పంతం నానాజీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పరిపాలన చేతకాని ఈ ప్రభుత్వాన్ని తక్షణం రద్దుచేసి రాష్ట్రపతి పాలన తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జనసేన పార్టీ ఎన్నికలకు సిద్ధంగా ఉందన్నారు. జనసేన అధినేత ఇంటి చుట్టూ తిరుగుతూ దాడి చేయాలనుకుంటున్నారని, జనసైనికులు ప్రతీ చోటా ఉన్నారని తెలుసుకోవాలని, రాజ్యాంగాన్ని గౌరవించి తాము మసలుకుంటుంటే చేతగాని తనంగా భావించవద్దని హితవు పలికారు.ఆంధ్ర నుండి హైదరాబాదుకు పంపి మరీ తమపై దాడి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ రాష్ట్రం రాక్షస పాలన నుండి విముక్తి కోరుతున్నామన్నారు.పవన్ దాడి అంశం అక్కడ తెరాస ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని దాడికి సంబంధించిన మూలాలు ఆంధ్ర నుండే ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు మానుకోవాలని



హెచ్చరించారు..దాడులు సమంజసం కాదని,ప్రజా క్షేత్రంలో తేల్చుకుందామని వ్యాఖ్యానించారు.మహిళలకు రక్షణ కల్పించాలని సాక్షాత్తు ముఖ్యమంత్రి కలవడానికి వెళ్ళిన మహిళకు భద్రత లేదనీ రాష్ట్రంలో కబ్జాలు పెరిగిపోయి సాధరణ ప్రజలకు సైతం బధ్రత లేకుండా పోయిందని వాక్యానించారు. ఈ సమావేశంలో జనసేన రూరల్ మండలం అధ్యక్షుడు కరెడ్ల గోవింద్, జిల్లా కార్యదర్శి శ్రీరంగు శ్రీనివాస్, నూకల నారాయణరావు, బండారు మురళి, పుల్ల శ్రీరాములు,జనసైనికులు పాల్గొన్నారు.

# పవన్ కి అపకారం తలపెట్టినా ప్రభుత్వానిదే బాధ్యత..... జనసేన నేత డిఎంఆర్.

అమలాపురం,నవంబరు3,ప్రభాతవార్త : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై జరిగిన హత్యా ప్రయతాన్ని అమలాపురం జనసేన పార్టీ పార్లమెంటరీ నాయకులు డిఎంఆర్ శేఖర్ తీవ్రంగా ఖండించారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయ అవరణలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కిఅపకారం తలపెట్టాలని చూస్తే రాష్ట్రంలో ఉన్న యావన్మంది జనసైనికులు, అభిమానులు, వీర మహిళలు ఉవ్వెత్తున కడలి తరంగంలా ఉద్యమించి కుట్ర దారులను పట్టుకునేంత వరకు కూడా ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ అసమర్థ ప్రభుత్వంలో సామాన్యుడికే రక్షణ లేనప్పుడు మా నాయకుడికి ఎటువంటి భద్రత కల్పిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత కొద్ది రోజులుగా ఆయన మీద దాడి చేయడానికి రెక్కీ నిర్వహిస్తున్నట్లుగా నిఘా వర్గాలు తెలిపినప్పటికి కూడా ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నట్టు నాయకులు అభిప్రాయ పడ్డారు. రాబోయే రోజుల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్కి ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే, దానికి ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. జరుగుతున్న పరిణామాలు అన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రాబోవు ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ నాగ సతీష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమా మహేశ్వరరావు, ఉండ్రు భగవాన్ దాసు, నల్లా శ్రీధర్, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, కంచిపల్లి అబ్బులు, లింగోలు పండు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, ఆర్.డి.యస్.ప్రసాద్,



పోలిశెట్టి బాబులు, పడాల నానాజీ, వర్రే శేషు, నాగ మానస, బట్టు పండు, తిక్కా సరస్వతి మరియు జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు. ధర్నా పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద రెక్కీ పై అమలాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ని కాదు కదా ఇంటి గేటు టచ్ చేసినా జనసైనికుల ఆగ్రహం చవి చూస్తారంటు హెచ్చరించారు.వైజాగ్ సంఘటన అనంతరం ఈవిధమైన సంఘటనలు చోటుచేసుకోవడం చూస్తే వైకాపా పైనే అనుమానాలు రేకెత్తే పరిస్థితులు ఉన్నాయన్నారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాలూ జరిగిన సంఘటన పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి వాస్తవాలు వెలికితీయాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పవన్ కళ్యాణ్ కు 'జెడ్ కేట గిరీ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టు అప్రజాస్వామికం..

అల్లవరం, నవంబర్ 03, (ప్రభాతవార్త): మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికమని అల్లవరం టిడిపి అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు(సత్తిబాబు రాజు) మండిపడ్డారు. అయ్యన్నపాత్రుని అక్రమ అరెస్టును నిరసిస్తూ అల్లవరం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిబాబు రాజు మాట్లాడుతూ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన చిన్న కుమారుడు రాజేష్‌ను సీఐడీ పోలీసులు వేకువ జామున 3 గంటల ప్రాంతంలో దొంగల్లా గోడ దూకి వచ్చి ..తలుపులు పగలగొట్టి అక్రమంగా నాన్ బెయిలబుల్ కేసు కింద అరెస్ట్ చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టును టిడిపి న్యాయస్థానంలో



సవాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోసంగి స్టాలిన్ బాబు, కోపనాతి తాతాజీ, అల్లూరి సత్యనారాయణ రాజు, యాళ్ల కాసుబాబు ,తోట నరసింహారావు, కాండ్రేగుల సత్యనారాయణ, పశ్చిమాల ఏడుకొండలు, గెద్దాడ శ్రీనివాసరావు, నార్గన శ్రీనివాసరావు ,కొల్లు విష్ణుమూర్తి, నడింపల్లి చంటి రాజు, కొప్పిశెట్టి రామకృష్ణారావు, యూసకొను సాంబశివరావు, రాయుడు రాంబాబు యాళ్ల ఈశ్వరరావు, తారాడి ఉమామహేశ్వరరావు, మలపర్తి వెంకటరమణ, అయితా బత్తుల శివ, దూనబోయిన ఏసుబాబు, నిచ్చెన కోళ్ల వెంకటరావు, వి ఈశ్వరరావు, మొల్లేటి జయరాం,పోతుమూడి సురేష్ జి నరేష్, ఎన్ శ్రీనివాసరావు మామిడిశెట్టి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై సమావేశ కార్యక్రమము

రంపచోడవరం నవంబర్ 03 ప్రభాత వార్త : అల్లూరి సీతారామరాజు జిల్లారంపచోడవరం మండలం కృషి విజ్ఞాన కేంద్రం పందిరిమామిడి లో ప్రకృతి వ్యవసాయంపై సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి దేముళ్ళు బోర్డు మెంబరు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ మెంబర్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి, కృషి విజ్ఞాన కేంద్రం, పందిరిమామిడి డా.ఎం పి.లలిత కామేశ్వరి మాట్లాడుతూ ఐ.సి.ఎ.ఆర్. అటారి, జోన్-10, హైదరాబాదు వారు ప్రకృతి వ్యవసాయ విస్తరణకు ఒక ప్రాజెక్టును చేపట్టడానికి అనుమతిని ఇచ్చారు. ఇందులో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, పందిరిమామిడి పరిధిలో గల 24 మండలాలలో ప్రకృతి వ్యవసాయంపై అనేక అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేసారు. పి. దేముళ్ళు, బోర్డు మెంబరు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ మెంబర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కూడా ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టి పర్యావరణ హితమైన, కాలుష్య రహిత ఆహారం పొందుకోవాలని, అలాగే అంతరించి పోతున్న దేశవాళి పంట రకాలను వాటి విత్తనాల ద్వారా కాపాడుకోవాలని ప్రకృతి వ్యవసాయంలో మెళకువలు పాటించి నాణ్యతతో పాటు దిగుబదిని కూడా సాధించాలని తెలిపారు మరియు దేశవాళి మొక్కజొన్న విత్తన రకాలను కృషి విజ్ఞాన



కేంద్రం, పందిరిమామిడి వారికి అందజేసారు. ఈ కార్యక్రమానికి మూడు జిల్లాలైన డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్న బి.మోహనరావు, అల్లూరి సీతారామరాజు జిల్లా, శ్రీ జి.ఎలియజర్, కాకినాడ జిల్లా, బి. తాతారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ రైతులకు సేంద్రీయ ధ్రువీకరణ (ఆర్గానిక్ సర్టిఫికెట్స్) సేంద్రీయ ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి అంశాలపై చర్చించడం జరిగింది.వ్యవసాయం చేయు పద్ధతులు మరియు వాటి విధానాలపై ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం పందిరిమామిడి వారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కొరకు "ప్రకృతి వ్యవసాయం" అనే కరదీపికను విడుదల చేసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, పందిరిమామిడి శాస్త్రవేత్తలు పి. రాజశేఖర్, డా? ఆర్. ప్రవీణ్ బాబు, డా.ఎం టి.క్రాంతికుమార్, డా? ఎన్. చిరంజీవి, శ్రీ కె. వీరంజనేయులు మరియు 65 మంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిత్య లో శ్రీ శత చండీ మహాయాగం

గండేపల్లి నవంబర్ 3 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థలు ఆధ్యాత్మిక ప్రాంగణం శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం నందు పంచాహ్నిక దీక్ష చతుర్వేద పారాయణం పురస్సర శ్రీ శత చండీ మహాయాగం వేదపండితుల మంత్రోచ్చారణ లతో ఘనంగా ప్రారంభమైంది. గురువారం నుంచి సోమవారం వరకు ఈ యాగం నిర్వహించబడుతుందని, యాగ బ్రహ్మ శ్రీ కందర్ప వేంకట శ్రీ రామ శర్మ ఆధ్వర్యంలో శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి ఆలయం నందు పంచాహ్నిక దీక్ష చతుర్వేద పారాయణం పరస్పర శ్రీ శత చండీ మహాయాగం. గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశనం, యాగ సంకల్పం, ఋత్విక్ వరణం, దీక్షాధారణ, మంటపారాధన, గోపూజ, అఖండ దీపారాధన, అంకురార్పణ, చండీ పారాయణం, చతుర్వేద పారాయణం, సూర్య నమస్కారములు, రుద్రాభిషేకం, దేవత అనుష్టానము తదితర కార్యక్రమాలతో వేదపండితుల వేదోక్త మంత్రాలతో ఏంతో భక్తి శ్రద్దలతో మహా యాగం ప్రారంభమైనది. ఈ



కార్యక్రమంలో నిర్వాహకులు ఆదిత్య అధినేతలు డా. నల్లమిల్లి శేషారెడ్డి,శ్రీమతి లక్ష్మీ రాజ్యం దంపతులు, విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి శ్రీమతి శృతి రెడ్డి, దంపతులు,విద్యాసంస్థల సెక్రటరీ నల్లమిల్లి కృష్ణ దీపక్ రెడ్డి, శ్రీమతి డా. సుగుణ రెడ్డి, దంపతులు పాల్గొని పూజా విధులు నిర్వహించారు. ఈ యాగం కార్యక్రమంలో మేడపాటి భాస్కర చంద్రా రెడ్డి దంపతులు ఆదిత్య వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పేకాట క్లబ్బుల్ని తక్షణం మూసివేయాలి ఎమ్మెల్యే గొల్లపల్లి

యానం నవంబరు 3, ప్రభాతవార్త: యానం నియోజకవర్గం ఢిల్లీ పర్యటన ఉన్న యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ గురువారం కేంద్ర హెూం సెక్రటరీ అజయ్ కుమార్ బల్ల ని కలిసి యానంలో పేకాటకబ్బులు తక్షణం మూసివేయాలని ఫిర్యాదు చేశారు. యానాం లో రోజురోజుకూ పేకాట క్లబ్బులు ఎక్కువ అయిపోతున్నాయని, వీటి వల్ల యువత ఆకర్షితులై చెడు దారులు పట్టె అవకాశాలు ఉన్నందున యానాంలో పేకాట క్లబ్బుల్ని వెంటని మూసి వేయాలని అనేకసార్లు పుదుచ్చేరి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశానని పేకాట ఆడుకోవడానికి మా దగ్గర కోర్టు ఆర్డర్లు ఉన్నాయని చూపిస్తున్నారని, వెంటనే స్పందించి వీటిపై దృష్టి సారించి శాశ్వతంగా మూసివేసేలా చర్యలు తీసుకోవాలని



కోరమన్నారు.

# అయ్యన్నపాత్రుడు అరెస్ట్ అప్రజాస్వామికం

## - నైతిక విలువలు కోల్పోతున్న వైసీపీ ప్రభుత్వం - మాజీ ఎమ్మెల్యే బండారు

రావులపాలెం, నవంబరు 3, ప్రభాతవార్త : మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్ ను సిఐడి పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని, వైసిపి ప్రభుత్వం నైతిక విలువలు కోల్పోతుందనీ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు ధ్వజమెత్తారు. అయ్యన్న పాత్రుడు అరెస్టును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో గురువారం రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులు నిరసన తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్ల బాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం అందజేసారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలు విడనాడాలని, కక్ష సాధింపు మానుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ఎంత కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడినా ప్రభుత్వ వైఖరికి నిరసనగా టీడీపీ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట, రావులపాలెం, ఆలమూరు, ఆత్రేయపురం మండలాలకు చెందిన పార్టీ నాయకులు,



కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు, కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), ఎంపీటీసీ గంటా సుబ్బారావు, కాసా విజయసాగర్, పెచ్చెట్టి చిన్నారావు, దరణాల రామకృష్ణ, ముళ్ళపూడి భాస్కరరావు, అధికారి నాగేశ్వరరావు, బూసి భాస్కరరావు, గుబ్బల మూర్తి, సాధనాల శ్రీనివాస్, ముత్యాల బాబ్జి, పాలింగి రవిచంద్ర, ఈదల నల్లబాబు, యల్లమెల్లి జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టుపై టిడిపి నిరసన

రౌతులపూడి, నవంబర్ 3 ( ప్రభాతవార్త): రాష్ట్ర టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం అర్ధరాత్రి సి బి సి ఐ డి అక్రమ అరెస్టు చేయడంపై నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ వరుపుల రాజా ఆధ్వర్యంలో మండల టిడిపి గురువారం రౌతులపూడిలో నిరసన ర్యాలీ చేపట్టారు. అయ్యన్నపాత్రుడు పై తప్పుడు కేసులతో సి బి సి ఐ డి గోడలు దూకి, తలుపులు పగల కొట్టి అరెస్టు చేయడం ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనమని ఈ సందర్భంగా వరుపుల రాజా అన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు కార్యక్రమాలను బహిరంగంగా ప్రశ్నించే నాయకులను అనగదొక్కాలని చూస్తుందన్నారు. రాబోయే రోజుల్లో గుణపాఠం చవి చూస్తారన్నారు. ముందుగా శివాలయం వద్ద నుండి మెయిన్ రోడ్డు మీదుగా పెట్రోల్ బంక్ వరకు నల్ల జెండాలుతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలోప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, కాకినాడ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల సాంబశివరావు, మాజీ ఎంపీపీ ఇటంశెట్టి భాస్కర్ బాబు, సర్పంచులు రాయపల్లి లోవరాజు, నందమూరి రాజా, ఎంపీటీసీలు సోమరౌతు రవి, బీజారాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తే ఫలితం అవార్డు రూపంలో వస్తుంది



ఏలేశ్వరం నవంబర్ 3 (ప్రభాతవార్త) : ప్రతి ఒక్కరూ తమ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తే ఫలితం అవార్డు రూపంలో వస్తుందని ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ ఆర్ కె డి తులసీదాస్ పేర్కొన్నారు. పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెన్న శ్రీనివాసరావు కు రాష్ట్ర స్థాయి అవార్డు రావడంతో గురువారం ప్రధాన ఉపాధ్యాయుడు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీచార్జ్ అండ్ ట్రైనింగ్, అరబిందో సొసైటీ ఆధ్వర్యంలో వినూతన ఆలోచనలు గాను 2020 అవార్డు పొందారు.ఇన్నొవేటిన్ లో ఆయన రచించిన పుస్తకాన్ని విజయవాడలో ఎస్ ఎస్ ఏ రాష్ట్ర అధికారి బి శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎగ్జామినర్ డి దేవానంద రెడ్డి, అరవింద సొసైటీ నిర్వాహకులు మహాజన్ లు ఆవిష్కరించారు. అనంతరం ఇన్నొవేటిన్ ఉపాధ్యాయులను రాష్ట్రస్థాయిలో సత్కరించారు. ఈ సందర్భంగా వెన్న మాట్లాడుతూ జిల్లాలో ఒకే ఒక ఉపాధ్యాయుడిగా తనకు ఈ అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగింది అన్నారు. ఈనెల 5వ తేదీన ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. మువ్వల లోవ ప్రసాద్, వనమా శ్రీరామ్, ఎం చిన్నబాబు, ఓమ్మి నరసింహా మూర్తి, ఎం మంజుల, డి గంగాభవాని తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అవార్డు గ్రహీతను అభినందించారు.

# పవన్ కి అపకారం తలపెట్టినా ప్రభుత్వానిదే బాధ్యత.....

## జనసేన నేత డిఎంఆర్

అమలాపురం,నవంబరు3,ప్రభాతవార్త : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై జరిగిన హత్యా ప్రయతాన్ని అమలాపురం జనసేన పార్టీ పార్లమెంటరీ నాయకులు డిఎంఆర్ శేఖర్ తీవ్రంగా ఖండించారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయ అవరణలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కిఅపకారం తలపెట్టాలని చూస్తే రాష్ట్రంలో ఉన్న యావన్మంది జనసైనికులు, అభిమానులు, వీర మహిళలు ఉవ్వెత్తున కడలి తరంగంలా ఉద్యమించి కుట్ర దారులను పట్టుకునెంత వరకు కూడా ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ అసమర్థ ప్రభుత్వంలో సామాన్యుడికే రక్షణ లేనప్పుడు మా నాయకుడికి ఎటువంటి భద్రత కల్పిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత కొద్ది రోజులుగా ఆయన మీద దాడి చేయడానికి రెక్కీ నిర్వహిస్తున్నట్లుగా నిఘా వర్గాలు తెలిపినప్పటికి కూడా ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నట్టు నాయకులు అభిప్రాయ పడ్డారు. రాబోయే రోజుల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్కి ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే, దానికి ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. జరుగుతున్న పరిణామాలు అన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రాబోవు ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ యాళ్ళ నాగ సతీష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమా మహేశ్వరరావు, ఉండ్రు భగవాన్ దాసు, నల్లా శ్రీధర్, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, కంచిపల్లి అబ్బులు, లింగోలు పండు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, ఆర్.డి.యస్.ప్రసాద్, పోలిశెట్టి బాబులు, పడాల నానాజీ, వర్రే శేషు, నాగ మానస, బట్టు పండు, తిక్కా సరస్వతి మరియు జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# భజన గురువు దంపతులకు ఘన సన్మానం



గండేపల్లి నవంబర్ 3 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన యువకులు, మహిళలకు భోజనం,కోలాటం నేర్పిన గురువు దంపతులను గ్రామంలో ఊరేగింపు నిర్వహించి సన్మానం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్టు ద్వారా తన అనుచరులతో నాలుగు వందల పైగా సమాజాలు కు కోలాటాలు.. భజనలు నేర్పి ఎంతోమందికి హరినామ సంకీర్తనలుతో శ్రీనివాససన్నిధిలో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన గురువు నిమ్మగడ్డ శివరామకృష్ణన్ .సౌజన్య దంపతులకు మురారి ఆధ్యాత్మిక రంగంలో గురువు చావ తాతారావు ఆధ్వర్యంలో మురారి లో ఉన్న మూడు సమాజ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భోజనం బృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం




ఆత్రేయపురం, నవంబర్ 3( ప్రభాతవార్త ) : ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించడానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం నార్కెడిమిల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ%శీ% నిర్వహించి ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం అమలు చేసిన అందించిన కార్యక్రమాల వివరాలను కరపత్రాలను తో సహా అందించారు. తొలుత ఎమ్మెల్యే చర్ల జగ్గిరెడ్డి ర్యాలీ గ్రామంలో 17 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన రైతు బజార్ మార్కెట్ కాంప్లెక్స్ ను ప్రారంభించారు. అనంతరం నార్కెడిమిల్లి గ్రామంలో సర్పంచి పాలా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గడపగడపకు పర్యటించి మహిళలు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజలకు అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నట్లు తెలిపారు. నాడు నేడు పేరుతో విద్యా వైద్య రంగాలను ఆధునికరించినట్లు, గ్రామీణ స్థాయిలో సచివాలయాలను ఏర్పాటు చేసి పెద్ద సంఖ్యలో సిబ్బందిని వాలంటీర్లను నియమించి ప్రభుత్వ పాలన ప్రజలకు చేరువ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి నార్కెడిమిల్లి గ్రామంలో మహిళలు హారతులు ఇచ్చి, అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు పాలా చిన సత్యనారాయణ, ఆత్రేయపురం మండల పరిషత్ అధ్యక్షులు కుండ అన్నపూర్ణ, జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్, రైతు సలహా కమిటీ అధ్యక్షులు కనుమూరి శ్రీను రాజు, రాష్ట్ర అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, వైయస్ఆర్సీపీ నాయకులు కరి నాగిరెడ్డి, ముదునూరి రామరాజు, ఈలి రామచంద్రమూర్తి, అధికారులు ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# అయ్యన్న పాత్రుడ్ని విడిచిపెట్టే వరకు నిరసనలను కొనసాగిస్తాం..-వరుపుల రాజా



ప్రత్తిపాడు నవంబర్ 03 ప్రభాత వార్త: బి. సి నేత మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ప్రత్తిపాడులో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వరుపుల రాజా ఆధ్వర్యంలో రోడ్డెక్కారు.వరుపుల రాజా టీడీపీ శ్రేణులతో కలిసి ప్రత్తిపాడు లో అంబేద్కర్ విగ్రహమునకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ర్యాలీ గా ప్రత్తిపాడు మెయిన్ రోడ్డు జంక్షన్కు వెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నల్లజెండాల తో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాజా మీడియా తో మాట్లాడుతూ 'వెనుక బడిన వర్గాల గొంతు అయిన అయ్యన్న పాత్రుడిని అర్ధ రాత్రి అక్రమంగా అరెస్ట్ చేసి ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని' అన్నారు. రాష్టంలో ప్రజా సమస్యలపై నిరంతరం గళం విప్పే అయ్యన్న పాత్రుడు ని అరెస్ట్ చేసి రాష్ట ప్రభుత్వం బి. సి ల గొంతు నొక్కాలి అని ప్రయత్నిస్తోందని అన్నారు. అయ్యన్న పాత్రుడుని విడిచి పెట్టే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన అన్నారు.అయ్యన్నను ప్రభుత్వం వెంటనే బేషరతు గా విడుదల చేయాలి అని రాజా డిమాండ్ చేశారు. కార్యక్రమం లో టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు

# హై టెన్షన్ వైరు వల్ల విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



కాకినాడ క్రైం, నవంబర్ 3, ప్రభాతవార్త : విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కాకినాడ రూరల్ మండలం సూర్యరావుపేట గ్రామంలో జరిగింది. దీనికి సంబంధించి తిమ్మాపురం ఎస్ఐ నాగార్జున రాజు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. సామర్లకోట మండలం పనసపాడు శివారు అచ్చంపేట గ్రామానికి చెందిన పూనా గణేష్ (33) తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సూర్యారావుపేట గ్రామంలో రెండవ అంతస్తులో తాపీ పని చేస్తుండగా, తడి తగిలిన కర్రను పనిచేయడం కోసం తీసుకున్నాడు. రెండవ అంతస్తు పక్కనుండి వెళ్తున్న హై టెన్షన్ వైర్ కు తడిగా ఉన్న కర్ర తగలడంతో గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతులు స్వామి మాలధారణలో ఉండటంవల్ల చెప్పులు వేసుకోకపోవడం వల్ల, హై టెన్షన్ వేర్ నుండి వచ్చిన విద్యుత్తు షాప్ కి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తిమ్మాపురం ఎస్సై నాగార్జున రాజు తెలిపారు

# సాయి నాధుని దర్శనం కోసం వేలాదిగా తరలి వచ్చిన భక్తులు



బిక్కవోలు ప్రభాత వార్త నవంబర్ 3 : కార్తీక మాసం పైగా గురువారం కావడం తో బిక్కవోలు మండలం బలభద్రపురం శిరిడి సాయి నాధుని ఆలయం లోని సాయి నాధుని దర్శనం కోసం వేలాది గా భక్తులు రావడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పేరు పొందిన బలభద్రపురం సాయినాధుని మందిరం ఎప్పుడూ భక్తుల తో కిటి కిట లాడుతూ ఉంటుంది. ఎంతో మహిమ గల ఆలయం గా ఖ్యాతి చెందిన ఈ సాయి మందిరం సందర్శించడం కోసం భక్తులు దూర ప్రాంతాల నుండి కూడా వస్తుంటారు. ఈ రోజు వేలాదిగా తరలి వచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది.సాయి నాధుని నామస్మరణ తో ఆలయం మారుమోగిపోయింది. వచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగ కుండా ఆలయ కమిటీ వారు అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. వచ్చిన భక్తులందరికి బోజనవసతి కల్పించడం జరిగిందని ఆలయ వ్యవస్థాపకుడు శ్రీ సబ్బెళ్ల వీర వెంకట కృష్ణ పురుషోత్తమ రెడ్డి ప్రభాత వార్త కు తెలిపారు.

# దగా మాటున.. యానిమేటర్".!



## డ్వాక్రా సంఘాల్లో ప్రతీ పనికి కమీషన్ల వసూళ్ల పర్వం.. అల్లవరం మండలంలో మరీ బరితెగింపు



అల్లవరం, నవంబర్ 03(ప్రభాతవార్త) : డ్వాక్రా సంఘాల్లో అడుగడుగునా దగా, మోసానికి పాల్పడుతున్నారు కొందరు యానిమేటర్లు.. ప్రతీ చిన్న పనికీ నిర్ణీత రుసుం పెట్టి మరీ కమీషన్లు వసూళ్ల పర్వానికి తెరలేపుతున్నారు.. తీర్మాణం రాయాలంటే చేతులు తడపాలి.. లోన్ రావాలంటే పర్సంటేజ్ లు ఇవ్వాలి.. లేకుంటే ఏదో వంకతో మోకాలడ్డుతారు.. లేదా బ్యాంకు అధికారులకు లేనిపోనివి చెప్పి నానా అడ్డం కులు సృష్టిస్తారు.. చిరు వ్యాపారులకోసం ఇచ్చే చిన్న రుణాలు తామే తీసేసుకుంటారు.. ఆ రుణాలు చెలించాలని ఇచ్చిన రికవరీ డబ్బును సొంత అవసరాలకు వాడేసుకుంటారు.. ఇది అల్లవరం మండలంలో డ్వాక్రా సంఘాలలో యానిమేటర్ల నిర్వాకం అంటూ స్వయంగా ప్రజాప్రతినిధులే వాపోతున్న పరిస్థితి కనిపిస్తోంది.. మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలోనూ, గ్రామ సభల్లోనూ వీరి నిలువు దోపిడీపైనే చర్చ.. మొగళ్లమూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో స్వయంగా మండల పరిషత్తు అధ్యక్షుడే హెచ్చరించిన వైనం.. కుమ్మక్కయ్యిన మండల స్థాయి పర్యవేక్షణ డ్వాక్రా సంఘాల్లో యానిమేటర్ల దోపిడీని కట్టడి చేయలేకపోతుండగా నీకింత.. నా కింత.. అన్న సమన్యాయంతో వీరి దోపిడీ ఇటీవల కాలంలో మరీ ఎక్కువైపోయిందని డ్వాక్రా మహిళలు వాపోతున్నారు.

**అన్నిటిలోనూ కమీషన్లే...**

డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్దిక పురోభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాల ద్వారా చేయూతనందిస్తోంది. దీంట్లో భాగంగా బ్యాంకు లింకేజీ ద్వారా రూ. లక్ష వరకూ తీసుకున్న రుణానికి వడ్డీ రాయితీ, ఆసరా ద్వారా డ్వాక్రా రుణమాఫీ, అభయహస్తం ద్వారా 45 ఏళ్లు నుంచి 60 ఏళ్ల లోపు నిండిన వారికి రూ.18,500 ఆర్ధిక సాయం, జగనన్నతోడు పథకం ద్వారా వ్యాపారం చేసుకునే మహిళలకు రూ.10 వేలు బ్యాంకు రుణం, ఉన్నతి, స్త్రీనిధి ఇలా అనేక పథకాల ద్వారా తోడ్పాటునందిస్తుండగా డ్వాక్రా సంఘాలను గ్రామాల్లో పర్యవేక్షిస్తోన్న యానిమేటర్లుకు తగినంత మేత దొరుకుతోంది. ఒక్కో సభ్యురాలి వద్దనుంచి రూ.1000 చొప్పున కమీషన్ లాగేస్తున్నారు. ఇలా ప్రతీ పనిలోనూ కమీషన్లు రూపంలో డ్వాక్రా మహిళలను దగా చేస్తూ నిలువుదోపిడీ చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిస్థితి మండలంలోని 21 గ్రామాలలోనూ కనిపిస్తుండగా కొన్ని గ్రామాలలో మరీ దారుణంగా మారిందని మహిళలు వాపోతున్నారు.

**రూ.20లక్షల సొమ్ము మింగేసిన యానిమేటర్లు..?**

అల్లవరం మండలం గుండిపూడి, దేవగుప్తం గ్రామానికి చెందిన ఇద్దరు యానిమేటర్ల వ్యవహారం తెలిస్తే విస్తుపోవాల్సిందే.. బ్యాంకు లింకేజ్, స్త్రీ నిధి రుణాలకు సంబందించి డ్వాక్రా సంఘ సభ్యులు చెల్లించిన రికవరీ సొమ్మును మొత్తం మింగేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఈ మొత్తం దాదాపు రూ.20 లక్షల వరకు ఉంటుందని తెలుస్తోంది. దీంట్లో గతంలో ఇక్కడ పనిచేసిన ఓ మహిళా ఏపీఎం వాటా తీసుకుని సదరు యానిమేటర్ల ను కాపాడుకుంటూ రాగా ఎట్టకేలకు ఆమె బదిలీ అయ్యింది. ఆ స్థానం లో వచ్చిన కొత్త ఏపీఎం సదరు యానిమేటర్ బాగోతాన్ని వెలికితీసే పనిలో భాగంగా ఇద్దరు యానిమేటర్లుకు నోటీసులు జారీ చేశారు. విధులనుంచి కూడా తప్పించారు. అయితే వీరు మింగేసిన సొమ్మును మాత్రం నేటికీ కక్కించలేకపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలోనే కొన్ని రోజుల క్రితమే అల్లవరం ఏపీఎం కు అకస్మాత్తుగా బదిలీ ఆర్డరు రావడం, మళ్లీ ఆ మహిళా ఏపీఎంను రప్పించేందకు ప్రయత్నాలు జరగ్గా తాత్కాలికంగా ఆ ప్రయత్నానికి బ్రేక్ పడింది. విచారణ పూర్తి చేసి డ్వాక్రా సొమ్మును కొట్టేసిన సదరు యానిమేటర్లుపై కేసులు పెట్టాల్సి ఉండగా గుండిపూడికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు సదరు యానిమేటర్ పై చర్యలుకు మోకాలడ్డుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి.

**వారు నోటీసులు తీసుకోలేదు... విచారణ చేస్తాం...**

గుండెపూడి, దేవగుప్తం గ్రామాలలో యానిమేటర్లు రికవరీ సొమ్ములు స్వాహా చేశారన్న ఆరోపణ నేపథ్యంలో వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని, అయితే వారు తీసుకోలేదని అల్లవరం ఏపీఎం షేక్ సయ్యద్ తెలిపారు. వారికి మరళా నోటీసులు పంపిస్తున్నామని, విచారణ చేపట్టి త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

ఆట



# సఫారీలను వణికించిన పాక్

## 33పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలుపు

**అడిలైడ్:** గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో పాకిస్థాన్ అద్భుతంచేసింది. బ్యాట్‌తోనూ బంతితోనూ రాణించి సఫారీలను ఓడించింది. తాను ఎంతప్రమాదకర జట్టో ప్రపంచానికి మరోసారి చాటిచూపించింది. సెమీస్ బెర్త్‌లో తానుకూడా ఉన్నానంటూ గట్టిసంకేతం పంపింది. ఈ మ్యాచ్‌లో పాక్ విజయంతో టి20 వరల్డ్ కప్ గ్రూప్2లో సెమీస్‌కు వెళ్లే జట్లు ఖరారయ్యేందుకు అవి ఆడబోయే చివరిమ్యాచ్‌లు కూడా కీలకంగా మారాయి. ఒత్తిడిలో రాణించిన పాకిస్థాన్ ఆటగాళ్లు దక్షిణాఫ్రికాను 33 పరుగుల తేడాతో ఓడించారు. సఫారీలను ఎప్పటిలాగే అదృష్టంకూడా వెక్కిరించింది. కీలకదశలో వర్షం అడ్డంకిగా మారింది. బ్యాట్‌తో, బంతితో రాణించిన షాదాబ్ ఖాన్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లకు 185 పరుగులుచేసింది. ఆదిలోనే వికెట్లు కోల్పోయినా చివరిలో ఆటగాళ్లు రెచ్చిపోయి ఆడటంతో గౌరవప్రదమైన స్కోరుచేసింది. 186 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాను ఆదిలోనే పాక్‌పేసర్ ఆఫ్రిది గట్టిదెబ్బతీసాడు. తొమ్మిది ఓవర్లకు నాలుగు వికెట్ల నష్టానికి 69 పరుగులుచేసినదశలోవర్షం ఎంట్రీ ఇచ్చి మ్యాచ్‌ను అడ్డుకుంది. వర్షం కురవడంతో లక్ష్యాన్ని 14 ఓవర్లలో 144 పరుగులకు కుదించారు. ఐదు ఓవర్లలో 73 పరుగులుచేయాల్సిన దశలో ఆట కొనసాగించిన సఫారీలు మొదట్లో దూకుడుగా ఆడారు.

ఈ దశలో షహీన్ ఆఫ్రిది మరోసారి సఫారీలను దెబ్బతీసాడు. 2 కీలక వికెట్లు తీసాడు. క్లాసెన్ 15 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. సమీకరణం 18 బంతులకు 47 పరుగులుగా మారింది. 12వ ఓవర్‌లో పార్నెల్‌ను వమ్మద్ వీసం వికెట్లముందు దొరకబుచ్చుకున్నాడు. 12 బంతుల్లో 43 పరుగులు అవసరం అయినపుడు ధీటుగా ఆడుతున్న స్టబ్స్‌ను 18 పరుగులు 18 బంతుల్లో నసీమ్‌షా ఔట్‌చేసాడు. ఆ ఓవర్ అద్భుతంగా బౌల్‌చేసిన నసీమ్ కేవలం రెండుపరుగులే ఇచ్చాడు. చివరి ఓవర్‌కు దక్షిణాఫ్రికా 14 పరుగులుచేయాల్సి ఉండగా పాక్‌సారథి బంతిని రవూఫ్‌చేతికి ఇచ్చాడు. ఆ ఓవర్‌లో దక్షిణాఫ్రికా మరో వికెట్‌నునష్టపోయి కేవలం ఏడుపరుగులేచేసింది. 14 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 108 పరుగులుచేసిన దక్షిణాఫ్రికా 33 పరుగులుతేడాతో ఓటమి పాలైంది. అంతకుముందు 186 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిదిన సఫారీలను పాక్‌బౌలర్లు కట్టుదిట్టమైన బంతులతో ఇబ్బందిపెట్టారు. ఆదిలోనే కీలక వికెట్లుతీసారు. షహీన్‌ఆఫ్రిదీ బౌలింగ్‌లోక్వింటన్ డీకాక్ డకౌట్‌గా వెనుదిరిగాడు. అనంతరం రోసోకూడా తక్కువ పరుగులకే ఔట్ అయ్యాడు. షాహీన్‌ఆఫ్రిది వరుస ఓవర్లలో ఈరెండు వికెట్లను తీసి సఫారీలను దెబ్బతీసాడు. అనంతరం ఎనిమిదో ఓవర్‌లో బౌలింగ్‌కు వచ్చిన స్పిన్నర్ షాదాబ్‌ఖాన్ దక్షిణాఫ్రికాను కోలుకోలేని దెబ్బతీసాడు. బ్యాట్‌ఝుళిపించి పాక్‌కు భారీ స్కోరు అందించిన షాదాబ్ బంతితోనూ అద్భుతంచేసాడు. 8వ ఓవర్‌బౌలింగ్‌కు వచ్చిన సాదాబ్ కేవలం రెండుపరుగులతోనే రెండు వికెట్లుతీసాడు. టెంబా బవుమా 36 పరుగులుచేసి ఈ ఓవర్ తొలిబంతికే రిజ్వాన్‌కు క్యాచ్‌ఇచ్చి క్రీజును వీడాడు. మార్క్రమ్ 20 బంతుల్లో షాదాబ్‌ఖాన్ బంతికే ఔట్ అయ్యాడు. సెమీస్‌కు వెళ్లాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఆదిలోనే నాలుగు వికెట్లు కోల్పోయినా తిరిగి అద్భుతంగా పుంజుకుంది పాక్‌జట్టు. 10 ఓవర్లు ముగిసేసరికి పాకిసాకథన్ నాలుగు వికెట్లనష్టానికి 68 పరుగులుమాత్రమేచేసింది. 15 ఓవర్లకు ఐదు వికెట్లనష్టానికి 120 పరుగులుచేసింది. తర్వాతనుంచి నపాక్ ఆటగాళ్లు గేర్‌మార్చారు. షాదాబ్‌ఖాన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 22 బంతుల్లోనే 52 పరుగులుచేసాడు. ఇఫ్తికార్ అహ్మద్ కూడా 51పరుగులుచేసి దూకుడు చూపించాడు. మహ్మద్ హ్యారిస్ 28 నవాజ్ 28పరుగులతో బ్యాట్లను ఝుళిపించారు. పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 185 పరుగులుచేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో అన్రిచ్ నోకియా నాలుగు వికెట్లు తీయగా రబాడ, పార్నెల్,ఎంగిడి, షంసి తలోవికెట్‌చొప్పున తీసారు.



# రోడ్‌సైడ్ చాయ్‌ని ఎంజాయ్‌చేసిన సచిన్

**ముంబయి:** టీమిండియా క్రికెట్ దిగ్గజం మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఆటలో ఎంత సింప్లిసిటీచూపించాడో బయటకూడా అదే హుందా తనం ప్రదర్శించాడు. మాస్టర్ ఏప్లేస్‌కు వెళ్లినా సరే అక్కడున్న వారితో సరదాగా గడుపుతూ వారిని సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తాడు. తాజాగా రోడ్‌సైడ్ టీని ఎంజాయ్‌చేసాడు. తనకుమారుడు అర్జున్‌తోకలిసి బెళగాం గోవా జాతీయ రహదారిలోప్రయాణిస్తూ మార్గమధ్యలో ఒకచోట ఆగారు. అక్కడ రోడ్డుపక్కన ఓచాయ్‌వాలాతో ముచ్చటించారు. అక్కడున్నవారితో సెల్ఫీలు తీసుకుంటూ సందడిచేసాడు. అనంతరం అక్కడ చాయ్‌తాగి ఆరుచిని ఎంజాయ్‌చేసాడు. ఇందుకు సంబంధించిన విడియోను సచిన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లోపోస్టుచేసారు. రోడ్‌ట్రిప్‌లో చాయ్‌బ్రేక్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు.

ప్రస్తుతం ఈ విడియో సోషల్‌మీడియాలో హైలైట్ అవుతోంది. సచిన్ తనయుడు అర్జున్ టెండూల్కర్ ఈ రంజీసీజన్‌లో ముంబయి జట్టును వీడి గోవాజట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గతసీజన్‌లో రంజీట్రోఫీగ్రూప్‌దశలో అర్జున్‌కు ముంబయి జట్టులో స్థానం దక్కింది. అయితే ఒక్కమ్యాచ్‌లోనూ ఆడే ఛాన్స్‌రాలేదు. నాకౌట్‌దశకు వచ్చేసరికి అర్జున్‌ను జట్టునుంచి తప్పించారు. ఈ క్రమంలో మాస్టర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ గోవాకు తరలివెళ్లాడు. ఆ టీ అమ్మే వ్యక్తి ఖచ్చితంగా ప్రత్యేకమైన వ్యక్తి ఆతని దగ్గరికి దేవుడే టీకోసం వచ్చాడు అంటూ నెటిజన్లు పోస్టులుపెట్టారు. ఇన్‌స్టాలో సచిన్‌కు 36 మిలియన్ మంది ఫాలోవర్లు ఉన్నారు. కొన్నిరోజులక్రితం సచిన్ తన వంట నైపుణ్యంతో నెటిజన్లను ఆకట్టుకున్నాడు. భిన్నమైన వంటలుచేసి విడియోలు ఇన్‌స్టాలో పోస్టుచేయడంతో వైరల్ అయ్యాయి.

# భారత్‌ను ఓడిస్తే జింబాబ్వే వ్యక్తిని పెళ్లాడతా

## పాక్ నటి సెహర్ షిన్వారీ



**కరాచి:** పొట్టిప్రపంచకప్‌లో భారత్‌ను ఓడిస్తే జింబాబ్వేకు చెందిన వ్యక్తిని పెళ్లిచేసుకుంటానని ట్వీట్‌చేసింది. పాకిస్థాన్ నటి సెహర్ షిన్వారీకూడా భారీ స్థాయిలో ట్వీట్లుచేస్తూ భారత్ ఓడి పోవాలని కోరుతోంది. జింబాబ్వేజట్టు తమ తర్వాతి మ్యాచ్‌లో భారత్‌ను ఓడిస్తే తాను ఆదేశపు వ్యక్తినే పెళ్లిచేసుకుంటానని ట్వీట్లుచేస్తోంది. అయితే నెటిజన్లు మాత్రం ఆమె అంతకుముం దుచేసిన ట్వీట్లు చూపించి ట్రోల్‌చేస్తున్నారు. భారత్ బంగ్లాదే శ్‌మ్యాచ్‌ముందుకూడా ఇలాంటి ట్వీట్‌చేసిన ఆమె ఈమ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఓడిపోతే నా ట్విట్టర్‌ఖాతా డిలీట్‌చేసేస్తానని చెప్పింది. ఇ మళ్లీ ట్విట్టర్ ముఖం చూడనని చెప్పింది. ఈ ట్వీట్‌ను ఆమెకు గుర్తుచేస్తూ ముందు ఈమాట నిలబెట్టుకో మిగిలింది తర్వాతచూద్దాం అని కామెంట్లుచేస్తున్నారు. అంతేకాకుండా ఈమ్యాచ్‌లో భారత్‌గెలిస్తే తనపేరుమార్చుకుని నరేంద్రమోడీ అని పెట్టుకుంటానని చెప్పింది. ఈ ట్వీట్లుచూపిస్తున్న నెటిజన్లు ఇంకా పేరుమార్చుకోలేదా అని తెగ ట్రోల్‌చేస్తున్నారు.

# ఐసిసి ప్లేయర్‌ఆఫ్‌ది మంత్



**దుబాయి:** పొట్టిప్రపంచకప్‌లో ప్రత్యర్థులతో ఒంటరిగానే పోరాడుతూ తమ జట్ల విజయంకోసం కష్టపడుతున్న ముగ్గురు ఆటగాళ్లు ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డురేసులో నిలిచారు. అక్టోబరునెలకోసం పురుషుల మహిళల విభాగాల్లో ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు నామినీల వివరాలను ఐసిసి ప్రకటించింది. అక్టోబరునెలలో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన విరాట్‌కోహ్లి, డేవిడ్ మిల్లర్, సికందర్‌రజా ఈసారిపోటీలో ఉన్నారు. సెప్టెంబరునెలలో ఈ అవార్డు పాకిస్థాన్ ఓపెనర్ మహ్మద్‌రిజ్వాన్‌కు దక్కినసంగతి తెలిసిందే. ఈ సారి ఈ అవార్డు ఎవరికి దక్కుతుందో చూడాలి. ప్రస్తుతం బెస్ట్‌ఫామ్‌లో ఉన్న టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లి పొట్టిప్రపంచకప్‌లో తన పునరాగమనాన్ని ఘనంగా చాటిచెప్పాడు. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 82 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు. తర్వాత నెదర్లాండ్స్ పైనా రాణించాడు. ఇప్పటివరకూ ప్రపంచకప్‌లో నాలుగుమ్యాచ్‌లు ఆడిన కోహ్లి మూడు అర్ధశతకాలుసాధించాడు. కేవలం టి20ల్లోనే గతనెలలో కోహ్లి 205 పరుగులుచేసాడు. సగటు 205కాగా స్ట్రైకరేట్‌కూడా 150.73గా ఉంది. దక్షిణాఫ్రికాకు చెందిన డేవిడ్ మిల్లర్‌కూడా రేసులో ఉన్నాడు. భారత్‌తో జరిగిన టి20 మ్యాచ్‌లో కేవలం 47 బంతుల్లోనే 106 పరుగులతో అజేయంగా నిలిచాడు. ప్రపంచకప్‌లో అద్భుతంగా రాణిస్తున్న ఆతడు మళ్లీభారత్‌పైనే ప్రతాపంచూపించాడు. ఈ నెలరోజుల్లో 303 సగటు, 146.37 స్ట్రైకరేట్‌తో 303 పరుగులుసాధించాడు. ఇక జింబాబ్వే ఆల్‌రౌండర్ సికందర్‌రజా కూడా నిలిచాడు. ప్రపంచకప్‌లో తన జట్టును ఒంటిచేత్తో ముందుకు తీసుకెళుతున్నాడు. ఐర్లాండ్‌తోజరిగిన మ్యాచ్‌లోకేవలం 47 బంతుల్లోనే 82 పరుగులు చేసాడు. అదేమ్యాచ్‌లో ఒక వికెట్‌కూడా తీసాడు.

# జింబాబ్వేతో గెలుపు.. టీమిండియా సెమీస్‌బెర్త్ ఖరారు!



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో సూపర్12 దశకు చివరి ఘట్టానికి చేరుకుంది. గ్రూప్ వన్‌లోని ఆరుజట్లకు ఒక్కోమ్యాచ్ మిగిలి ఉండగా గ్రూప్2లో కూడా దాదాపు అదేపరిస్థితి. ఈనెల ఆరునజరిగే భారత్ జింబాబ్వే మ్యాచ్‌తో సూపర్12 దశకు తెరపడనుంది. సూపర్12దశ చివరిదశకు చేరుకున్నా ఇప్పటివరకూ ఒక్క జట్టుకూడా సెమీఫైనల్‌కు అర్హత సాధించలేదు. గెలిచి నిలవాల్సిన మ్యాచ్‌లో పాకిస్థాన్ తడాఖా చూపించింది. వరుణుడు అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో 33పరుగుల తేడాతో విక్టరీసాధించింది. సెమీస్‌రేసు అవకాశాలు సజీవంగా నిలుపుకోగలిగింది. ఈ గెలుపుతో పాకిస్థాన్ జట్టు 4 పాయింట్లతో మూడోస్థానానికి ఎగబాకింది. పాక్‌నెట్‌రన్‌రేట్ ప్లస్ 1.117 ఇపుడు ఇదే దాయాది జట్టుకు ప్లస్‌పాయింట్. పాకిస్థాన్ జట్టు వచ్చే మ్యాచ్ బంగ్లాతో తలపడనుంది. ఈమ్యాచ్‌లోకూడా భారీ తేడాతోగెలిచి మిగతా జట్లఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. పాక్ సెమీస్‌కు వెళ్లాలంటే జింబాబ్వేచేతిలో భారత్ ఓటమి కావాలి. దక్షిణాఫ్రికా నెదర్లాండ్స్‌చేతిలో ఓడిపోవాలి. లేదంటే దక్షిణాఫ్రికా వర్సెస్ నెదర్లాండ్‌మ్యాచ్ వర్షంతో రద్దవ్వాలి. అపుడు మంచి రన్‌రేట్‌తోసెమీస్‌కువెళ్లే అవకాశాలుంటాయి. మరోవైపు బంగ్లాదేశ్‌జట్టుకు కూడా సెమీస్ వెళ్లే ఛాన్స్‌లున్నాయి. పాకిస్థాన్ కచ్చితంగా ఓడించాల్సి ఉంటుంది. అదికూడా భారీ తేడాతో. అలాగే టీమిండియా దక్షిణాఫ్రికా ఫలితాలపై ఆధారపడాలి. బంగ్లాదేశ్ నాలుగుపాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. ఇక జింబాబ్వే, నెదర్లాండ్స్ జట్లు సెమీస్ రేసునుంచి నిష్క్రమించాయి. ఈజట్లు బిగ్‌టీమ్స్‌కు షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యాయి. జింబాబ్వే టీమిండియాతో తలపడనుండగా నెదర్లాండ్స్ తమ వచ్చే మ్యాచ్ దక్షిణాఫ్రికాతో ఆడుతుంది. ఇపుడు టీమిండియా సెమీస్ చేరాలంటే ఒకే ఒక్క అంచనా ఉంది. జింబాబ్వేపై కచ్చితంగా గెలవాలి. జింబాబ్వేపై గెలిస్తే ఎలాంటి సమీకరణాలు అవసరం లేకుండాటీమిండియా గ్రూప్ టాపర్ హోదాలో సెమీస్‌కువెళుతుంది.

# వడ్డీరేట్లను పెంచిన ఫెడ్ రిజర్వ్

# వాణిజ్యం

# మార్కెట్లకు ఫెడ్ వడ్డీరేట్ల షాక్

**ముంబై, నవంబరు 3:** అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు రెండోరోజూ నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలు మధ్యలో కొంత కోలుకున్నప్పటికీ, చివరికి నష్టాల్లో ముగిసాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరో 75 బేసిస్ పాయింట్లు పెంచింది. అలాగే ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చే వరకు రేట్ల పెంపు కొనసాగుతుందని సంకేతాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల వాతావరణం నెలకొంది. ఉదయం సెన్సెక్స్ 60,511.57 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 69.68 పాయింట్లు క్షీణించి 60,836.41 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.15 పాయింట్లు క్షీణించి 18,052.70 పాయింట్ల వద్ద నిలిచింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టైటాన్ కంపెనీ, భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంఉ, రిలయన్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.90 రూపాయల వద్ద నిలిచింది.





**వాషింగ్టన్, నవంబరు 3:** అమెరికాలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చేందుకు ఆ దేశ సెంట్రల్ బ్యాంకు, యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను మరో సారి పెంచింది. విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగా, యుఎస్ సెంట్రల్ బ్యాంకు, ఫెరడల్ రిజర్వ్ దాని ఎఫ్ఒఎంసి సమావేశం తర్వాత వడ్డీ రేటను 75 బిపిఎస్ పెంచింది. విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగా, యుఎస్ సెంట్రల్ బ్యాంకు, ఫెడరల్ రిజర్వ్ దాని ఎఫ్ఒఎంసి సమావేశం తర్వాత వడ్డీరేటును 75 బిపిఎస్ పెంచింది. అధిక ద్రవ్యోల్బణ రేటును నియంత్రించడానికి, యుఎస్ ఫెడ్ తన కఠినమైన ద్రవ్య విధానాన్ని కొనసాగిస్తోంది. ద్రవ్యోల్బణాన్ని రెండు శాతం తగ్గించడానికి ఎఫ్ఒఎంసి కట్టుబడి ఉందని ఫెడ్ స్పష్టం చేసింది. యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లను పెంచడం ఇది నాలుగో సారి. వడ్డీరేట్ల పెంపుతో పాలు, ఫెడ్ ఛైర్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలతో యుఎస్ స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఎస్‌అండ్‌పి 500 2.50శాతం పడిపోయి 3,759.69 పాయింట్లకు తగ్గింది. నాస్‌డాక్ కాంపోజిట్ 3.36శాతం పడిపోయి 10,524.80 వద్ద ఉంది. డౌజోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 1.55శాతం క్షీణించి, 32,147.76 పాయింట్ల వద్ద ట్రేడ్‌లో నిలిచింది. మరోవైపు యుఎస్ 2సంవత్సరాల ట్రెజరీ బాండ్ ఈల్డ్ దాదాపు 4.628శాతానికి పెరిగింది. యుఎస్ 10 సంవత్సరాల ట్రెజరీ ఈల్డ్ దాదాపు 4.115 శాతం పెరిగింది.

## వృద్ధిబాటలో సేవల రంగం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** అధిక ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ ఈ యేడాది అక్టోబర్‌లో భారత సేవల రంగ కార్యకలాపాలు పుంజుకున్నాయి. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా ఇది మూడేళ్లలోనే రెండవ వేగవంతమైన నియామకాలకు దారితీసింది. ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ బిజినెస్ యాక్టివిటీ సూచి సెప్టెంబర్‌లో 54.3 పాయింట్ల నుంచి అక్టోబర్‌లో 55.1 పాయింట్లకు పెరిగింది. 2016, అక్టోబర్ తర్వాత ఇది సుదీర్ఘమైన వృద్ధిని సూచిస్తోందని, కొత్త వ్యాపార వృద్ధి పుంజుకోవడం సేవల రంగానికి అండగా




నిలిచిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. పిఎంఐ సూచి 50కిపైన ఉంటే వృద్ధిగానూ, 50కి దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారనే సంగతి విదితమే. అంతకుముందు అధిక నిర్వహణ ఖర్చులు ఉన్నప్పటికీ, మెరుగైన మార్కెట్ పరిస్థితులు అమ్మకాలను పెంచడంతో కొత్త వ్యాపారం, డిమాండ్ వల్ల సెప్టెంబర్‌లో సేవల రంగం ఆరు నెలల కనిష్టం నుంచి పెరిగింది. అక్టోబర్‌లో అధిక ఆహార, ఇంధన, రిటైల్ ధరలు ఖర్చులను పెంచాయని కంపెనీలు పేర్కొన్నాయి. ఈ అదనపు వ్యయ భారంలో కొంత తమ కస్టమర్లపై బదలీ చేయడంతో సేవలను అందించే ధరలు కూడా పెరిగాయని డి లిమా వివరించారు. ఇక సేవా రంగంలో ఉద్యోగాల కల్పన పెరిగిందని, వ్యాపార అంచనాలు దాదాపు ఎనిమిదేళ్ల గరిష్టానికి చేరుకున్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా తెలిపింది.

# జెఫ్ బెజోస్‌పై కోర్టుకెక్కిన మహిళా ఉద్యోగి

**న్యూఢిల్లీ, నవంబరు 3:** అమెజాన్ సిఇఒ, ప్రపంచంలోనాలుగో అతిపెద్ద బిలియనీర్ జెఫ్ బెజోస్‌కు ఊహించని పరిణామం ఎదురైంది. జాతి వివక్ష, ఎక్కువ పని గంటలు ఆరోపణలతో ఆయన మాజీ విమెన్ హౌస్ కీపర్ కోర్టు కెక్కడం టెక్ వర్గాల్లో కలకలం రేపింది. సరైన తిండి, నిద్ర, కనీసం వాష్‌రూం కూడా లేకుండా అపరిశుభ్రమైన పరిస్థితులలో ఎక్కువ గంటలు పనిచేయాల్సి వచ్చిందని ఆరోపిస్తూ సీటెల్ స్టేట్ కోర్టులో ఆమె ఫిర్యాదు దాఖలు చేశారు. సెప్టెంబర్‌లో అమెజాన్ బాస్ బెజోస్ వ్యవస్థాపక సిబ్బందిలో చేరిన మెర్సిడీస్ వేదా ఈ దావా వేశారు. ఐదు నుంచి ఆరుగురు హౌస్‌కీపర్‌ల బృందానికి తాను సూపర్ వైజర్‌గా ఉన్నట్లు తెలిపారు. ఈ సమయంలో తమపై జాతి వివక్ష చూపించారనీ, కనీస విశ్రాంతి, భోజన విరామాలు లేకుండా కొన్నిసార్లు రోజుకు 10 నుంచి 14 గంటలు పనిచేయించుకున్నట్లు ఆరోపించారు. నిర్ణీత విరామ గది లేదా విశ్రాంతి స్థలం లేకుండా, సరైన రెస్ట్‌రూమ్ లేకుండా దయనీయ పరిస్థితుల్లో పనిచేశామన్నారు. కనీసం సెక్యూరిటీ రూంకు దగ్గరలోని టాయిలెట్‌ని వాడుకోనీయకుండా ఆంక్షలు విధించే వారనీ, బాత్రూంలోకి ప్రవేశించడానికి కిటికీ నుంచి వెళ్లమని చెప్పేవారని, ఒకదశలో హౌస్‌కీపింగ్ సిబ్బంది లాండ్రీ గదిలో తినేవారనీ వేదా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేయడంతో తనను అన్యాయంగా తొలగించారని ఆమె వాపోయారు. చట్ట ప్రకారం తమకు పరిహారం చెల్లించాలంటూ కోర్టును ఆశ్రయించారు.

# వర్క్ ఫ్రం హోంకు మస్క్ చెల్లుచీటి

**వాషింగ్టన్, నవంబరు 3:** సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్‌ను హస్తగతం చేసుకున్న టెస్లా అధినేత ఎలాన్ మస్క్ పలు సంచలన నిర్ణయాలతో దూసుకుపోతున్నారు. ట్విట్టర్ కొనుగోలు ప్రక్రియ పూర్తిఅయి, ఆ సంస్థ తన చేతిలోకి రాగానే సంస్థ సిఇఒగా ఉన్న పరాగ్ అగర్వాల్‌తో పాటు ఆ సంస్థలో ముఖ్యస్థానంలో ఉన్న విజయ్ గద్దె, మరికొంత మంది కీలక అధికారులను తొలగించిన మస్క్, తాజాగా ఏకంగా సంస్థలోని దాదాపుగా సగం మంది కీలక అధికారులను తొలగించిన మస్క్, తాజాగా ఏకంగా సంస్థలోని దాదాపుగా సగం మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికే దిశగా అడుగులు వేస్తున్నట్లు కథనాలు వినిపిస్తున్నాయి. ట్విట్టర్ నిర్వహణ ఖర్చును తగ్గించుకునే దిశగానే ఎలాన్ మస్క్ ఉద్యోగుల కోతపై దృష్టిసారించినట్లుగా తెలుస్తోంది. ఈ లెక్కన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో దాదాపుగా 3,700 మంది ఉద్యోగులను ఇంటికి పంపే దిశగా మస్క్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే న్యాయ నిపుణులతో చర్చలు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. ఉద్వాసనకు గురయ్యే ఉద్యోగులకు ఎంతమేర పరిహారం ఇవ్వాలనే దానిపైనే మస్క్ తర్జనభర్జన పడుతున్నారు.




# మాక్రోటెక్‌కు రూ.933 కోట్ల నష్టం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ మాక్రోటెక్ డెవలపర్స్ సెప్టెంబర్ త్రైమాసికానికిరూ.933 కోట్ల కన్సాలిడేటెడ్ నష్టాన్ని ప్రకటించింది. తన బ్రిటిష్ అనుబంధ కంపెనీకి ఇచ్చిన రుణానికి సంబంధించి రూ.1,177 కోట్లు కేటాయింపులు చేయాల్సి రావడమే ఈ నష్టాలకు దారితీసినట్లు సంస్థ వెల్లడించింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో లాభం రూ.223 కోట్లుగా ఉండడం గమనించాలి. రుణానికి కేటాయింపులు, ఫారెక్స్ ప్రభావాలను పక్కన పెట్టి చూస్తే నికర లాభం 28 శాతం పెరిగి రూ.3,67 కోట్లుగా ఉంటుందని మాక్రోటెక్ డెవలపర్స్ వివరించింది. కంపెనీ మొత్తం ఆదాయం కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో క్షీణించింది. అంతకు ముందు యేడాది ఇదే కాలంలో ఉన్న రూ.2,137 కోట్ల నుంచి 1,761 కోట్ల రూపాయలకు పరిమితమైంది. బ్రిటన్‌లో ప్రాజెక్టుల అభివృద్ధి కోసం గాను లోధా డెవలపర్స్ యుకేకు గ్రూప్ రుణాలు ఇవ్వాల్సి వచ్చినట్లు సంస్థ పేర్కొంది.



# ఐపిఒకు ఆర్కియన్ కెమికల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** సముద్రయాన రంగంలో ఉపయోగించే ప్రత్యేక రసాయనాలు తయారు చేసే ఆర్కియన్‌కెమికల్ ఇండస్ట్రీస్ ఐపిఒ నవంబరు 9న ప్రారంభమవనుంది. రూ.1,462 కోట్ల సమీకరణ లక్ష్యంతో వస్తున్న ఈ పబ్లిక్ ఇష్యూ నవంబరు 11న ముగుస్తుంది. ధరల శ్రేణిని రూ.386-407గా నిర్ణయించారు. రూ.805 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు 1.61 కోట్ల ఈక్విటీ షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉండనున్నాయి. ప్రమోటర్లు కెమికాస్ స్పెషాలిటీ 20 లక్షల షేర్లు, పిరమల్ నేచురల్ రీసోర్సెస్ అండ్ ఇండియా రిసర్జెన్స్ అండ్ 38.85 లక్షలు, ఇండియా రిసర్జెన్స్ ఫండ్-11 64.78 లక్షల షేర్లను విక్రయిస్తున్నాయి. ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, జెఎం ఫైనాన్షియల్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. 75శాతం షేర్లను అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు, 10శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు షేర్లను రిజర్వ్ చేశారు. కనీసం 36 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఐపిఒలో సమీకరించిన నిధుల్ని గతంలో జారీచేసిన నాన్-కన్వర్టబుల్ డిబెంచర్స్ రిడెమ్షన్‌కు ఉపయోగించనున్నారు. ఈ కంపెనీ బ్రొమైన్, ఇండస్ట్రియల్ సాల్ట్, సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వంటి రసాయనాలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు సరఫరా చేస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.